క్లుప్తంగా

తేలు కాటుతో విద్యార్థినికి అస్వస్థత

వెంకటాపురం(ఎం): మండలంలోని రామంజపూర్‌లోని చెంచు కాలనీ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న రాధికకు మంగళవారం రాత్రి తేలుకాటు వేయడంతో అస్వస్థతకు గురైంది. సహచర విద్యార్థులు 108కి సమాచారం అందించి అంబులెన్స్ లో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రాధిక ఆరోగ్యం బాగానే ఉందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ విషయమై వార్డెన్ తిరుమల్ సింగ్‌ను ఫోన్‌లో సాక్షి సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

కిడ్నీ బాధితుడికి ఆర్థికసాయం



ఏటూరునాగారం : మండల కేంద్రానికి చెందిన అందె సాంబశివుడు గత ఏడాది నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా శ్రీరామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ బాడిశ నాగ రమేష్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం రూ.3వేలు ఆర్థిక సాయం అతడికి అందజేశారు. ట్రస్టు సభ్యులు బాడిశ నవీన్, ఇందారపు రమేష్, మునిగాల మహేష్, తోకల రాకేష్, తోకల నవీన్, మండల సంతోష్, తదితరులు ఉన్నారు.

ఉద్యమకారుడి మరణం జిల్లాకు తీరని లోటు



ములుగు రూరల్(గోవిందరావుపేట): తెలంగాణ ఉద్యమకారుడు గజ్జి మల్లికార్జున్ మృతి తీరని లోటు అని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ఈ మేరకు బుధవారం పస్రాలో తన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లికార్జున్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలిదశ ఉద్యమకారుడి మరణం బాధాకరమని అన్నారు. ఆమె వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఉన్నారు.

అకినేపల్లిమల్లారంలో రెవెన్యూ సదస్సు



మంగపేట: మండలంలోని అకినేపల్లిమల్లారం, కత్తిగూడెంలో తహసీల్దార్ శ్రీనివాసులు బుధవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల భూ సమస్యలపై కత్తిగూడెంలో 16 మంది, అకినేపల్లిమల్లారంలో ఐదుగురు రైతులు దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు.డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు మాట్లాడుతూ రైతులు ఏదైనా భూసమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కుమారస్వామి, వీఆర్‌ఏ కర్రి నాగార్జున, పాగ బాబు, రైతులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేషన్ ఏర్పాటు



వాజేడు : మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో బుధవారం ఆధార్ అప్‌డేషన్ కేంద్రాన్ని సర్పంచ్ జయలక్ష్మి ప్రారంభించారు. కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఈడీఎం దేవేందర్ ఆదేశాల మేరకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. 2015 సంవత్సరానికంటే ముందు ఆధార్‌కార్డులు దిగిన వారు తప్పనిసరిగా అప్ డేట్ చేసుకోవాలని సర్పంచ్ సూచించారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

ములుగు రూరల్ : మండలంలోని జంగాపల్లికి చెందిన నూనె సారక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను శ్రీ రామక్రిష్ణ సేవా ట్రస్టు చైర్మన్ నాగ రమేష్ ఆర్థిక చేయూతనందించారు. బుధవారం బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ. 1500 ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట ట్రస్టు సభ్యులు గుండబోయిన రవిగౌడ్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

18 నుంచి 'కంటివెలుగు' ప్రారంభం

● జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి



ఏటూరునాగారం : కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి

ఏటూరునాగారం: ఈనెల 18 నుంచి కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీడీఓ కుమార్‌లు హాజరై కంటి వెలుగు కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ మండలంలో 85 రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పరమైన ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సహకరించాలన్నారు. ముఖ్యంగా స్థానింగా ఉండే సర్పంచ్‌లు వారి గ్రామాల్లో ఏ రోజు అయితే శిబిరం ఉంటుందో ఆ రోజు ముందు రోజు దండోరా చేయాలన్నారు. సర్పంచ్‌లు వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, పాల్గొన్నారు.

మంగపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని మండల స్పెషలాఫీసర్ తుల రవి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులు, ఆయా సబ్‌సెంటర్ల ఏఎన్‌ఎంలు, 25 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగపేట వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చే వారికి బీపీ, షుగర్ పరీక్షలు సైతం చేయడం జరుగుతందన్నారు. శస్త్ర చికిత్స అవసరం ఉన్నవారి వివరాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీదర్, ఎంపీఓ శ్రీనివాస్, వైద్యాదికారి నిఖిల్‌కుమార్, స్వప్నిత, యమున, ఏఎన్‌లు, తదితరులు పాల్గొన్నారు.



మంగపేట : కరపత్రాలను విడుదల చేస్తున్న అధికారులు



వెంకటాపురం(కె) : సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ పాయం రమణ

వెంకటాపురం(కె): మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంపై మండలంలోని అన్ని శాఖల అధికారులు, వైద్యశాఖ అధికారులతో జెడ్పీటీసీ పాయం రమణ సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి



వాజేడు: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ, ఎస్సై

వాజేడు : క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని ఎంపీపీ శ్యామల శారద, ఎస్సై కొప్పుల తిరుపతిరావు, సీఆర్‌పీఎఫ్ డీఎస్‌పీ సతీష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని కొంగాల గ్రామ సమీపంలో ప్రీమియర్ లీగ్ సీజన్–2 ములుగు జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హూందాగా వ్యవహరించాలన్నారు. పోటీల్లో గెలుపోటములు సహజమని దానిని దృష్టిలో ఉంచు కొని నడుచుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో క్రీడలను నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ప్రీమియర్ లీగ్ సీజన్–2లో మొదటి బహుమతి రూ.3 వేలు, రెండో బహుమతి రూ.2 వేలు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు సతీష్, డానీ, అఖిల్, నగేష్, శ్రీధర్, తెలిపారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

మంగపేట: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని రామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ బాడిశ నాగరమేష్ అన్నారు. మండలంలోని కమలాపురం బిల్ట్ కాలనీ గ్రౌండ్‌లో వెబ్, యూటూబ్ చానల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ పోటీలను చైర్మన్ నాగరమేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా కారులు స్నేహపూర్వక వాతావరణంలో పోటీలో పాల్గొని ప్రతిబను కనబర్చాలన్నారు. క్రికెట్ పోటీల నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు వెంకటాచారి, ముత్తేష్, ట్రస్టు వైస్ చైర్మన్ బాడిష నవీన్, సభ్యులు ఇందారపు రమేష్, మునిగల మహేష్, రాకేష్, నవీన్, సంతోష్, రాజశేఖర్, అర్జున్, నాగరాజు, విష్ణు, ప్రవీన్, అరవింద్, వెంకటేష్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



ఏటూరునాగారం: గోదావరి వరద ముంపు బాధితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కోడిపుంజుల అంగడి స్థలాన్ని సందర్శించి అక్కడ తాత్కాలికంగా గుడిసెలు వేసుకున్న ప్రజలతో మాట్లాడారు. మీ పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉంటుందన్నారు. 1986 నుంచి గోదావరి వచ్చినప్పుడు ఏటూరునాగారం ప్రజలు కోడిపుంజుల అంగడి స్థలంలో పోడును సాగుచేసి ఇంటి స్థలాలకు ఆ స్థలాన్ని ఆపుకోవడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఫారెస్ట్ అధికారులు అడ్డుపడుతున్నారు. బాధితులు ఇటీవల తాత్కాలికంగా వేసుకున్న గుడిసెలను ఫారెస్ట్ అధికారులు తొలగించడం బాధాకరమన్నారు. కలెక్టర్ స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖలీల్ ఖాన్, నర్సింహారావు, చిన్న ఎల్లయ్య, ఎండీ.గౌస్, శ్రీనివాస్, రామయ్య, రాధిక, హరీష్, సాంబశివ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు, షీల్డ్‌లు అందుకున్న క్రీడాకారులు

వెంకటాపురం(ఎం): క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని సర్పంచ్ గట్టు కుమారస్వామి అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేటలో చిర్ర రమేష్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సిద్దార్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. క్రీడా పోటీల్లో గెలుపోటములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన గణపురం క్రీడాకారులు శివ, తరుణ్‌లకు రూ. 10 వేల నగదుతో పాటు షీల్డ్, ద్వితీయ స్థానంలో నిలిచిన పస్రాకు చెందిన భాను, సంతోష్‌లకు రూ.5000 నగదుతో పాటు షీల్డు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బానోతు భాస్కర్, లక్ష్మి, దశరథం, గ్రామస్తులు యాదగిరి, సంతోష్, ప్రవీణ్, వినయ్, సంతోష్, ముక్కెర తిరుపతి, సుమన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు మంజూరు



మంగపేట: మండల కేంద్రంలోని ఎక్కటి సరోజినీ–శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మంది విద్యార్థినులకు మలబార్ గోల్డ్, డైమెండ్స్ చారిటబల్ ట్రస్ట్ ద్వారా రూ 1.36 లక్షల ఉపకార వేతనాలు మంజూరు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి వ్యాపారంలో వచ్చిన లాభాల్లో 05 శాతం పేద విద్యార్థుల విద్యాఅభివృద్ధికి ఖర్చు చేయాలన్న దృక్పదంతో ఉపకార వేతనాలు అందించడం జరిగిందన్నారు. ఒక్కో విద్యార్థినికి రూ.8000 వేల చొప్పున 17 మందికి గాను రూ 1.36 లక్షలు మంజూరీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు మలబార్ చారిటబు ట్రస్టు ద్వారా ఉపకార వేతనాలు మంజూరు చేయడంపై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు నిర్వహించాలి

ములుగు రూరల్ : పదోతరగతి విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు నిర్వహించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి డిమాండ్ చేశారు. బుధవారం డీఈఓ పాణినికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాసరూప ప్రశ్నలకు చాయిస్ కల్పించి మిగతా ప్రశ్నలకు చాయిస్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడే అవకాశం ఉందని అన్నారు. పరీక్షల్లో ప్రశ్నాపత్రాలను కుదించి ఆరు పేపర్లను మాత్రమే నిర్వహించడంతో పరీక్ష సమయం సరిపోదని అన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని విద్యార్థులకు చాయిస్ ప్రశ్నలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుగులోత్ రమేష్, రాకేష్, లక్ష్మణ్, సాయిచరణ్, తదితరులు పాల్గొన్నారు.



డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మొక్కలను కంటికి రెప్పలా కాపాడాలి

మహదేవపూర్: మండలంలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో నాటిన మొక్కలను కంటికి రెప్పలా కాపాడాలని జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మంజులాదేవి అన్నారు. మండలంలోని బొమ్మపూర్ గ్రామపంచాయతీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద ఏర్పాటు చేసిన నర్సరీని బుధవారం ఆమె తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నర్సరీలో పాలిథీన్ బ్యాగుల్లో విత్తనాలు విత్తినందున మొలకెత్తని వాటిని గుర్తించి వెంటనే మార్కెట్లో లభ్యమయ్యే విత్తనాలను సేకరించి తిరిగి విత్తాలని సూచించారు. నర్సరీలో స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లకు, కార్యదర్శులతో వారాంతపు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఆధార్ సీడింగ్ ప్రక్రియలో మొదటి స్థానంలో ఉన్నప్పటికీ ఇంకను ఎవరైతే జాబ్ కార్డుదారులు ఆధార్ ప్రతులను ఇవ్వలేదో వారి నుండి వెంటనే ఆధార్ జిరాక్సు ప్రతులను సేకరించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ శంకర్, ఈజీఎస్ ఏపీఓ రమేష్, ఈసీ శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



నర్సరీని పరిశీలిస్తున్న మంజులాదేవి

కాంగ్రెస్ నాయకుల మాటలు విడ్డూరం

మహదేవపూర్ : కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ నియామకంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న డిమాండ్ విడ్డూరంగా ఉందని ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు మేరుగు శేఖర్ విమర్శించారు. చైర్మన్ పదవి దళితులకు ఇవ్వాలని చెపుతున్న కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గాన్ని 15 ఏళ్లు పాలించిన శ్రీధర్ బాబు, అతని తండ్రి శ్రీపాదరావులు అప్పుడు ఎందుకు దళితులను నియమించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి గారడిమాటలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

జాతరకు సకల సౌకర్యాలు కల్పిస్తాం

● ఐటీడీఏ పీఓ అంకిత్



జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐటీడీఏ పీఓ అంకిత్

కన్నాయిగూడెం : మండలంలోని ఐలాపూర్‌లో రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క సారక్క జాతరకు సకల సౌకర్యాలు కల్పిస్తామని ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. ఐలాపూర్‌లోని ప్రాంగణంలో పీఓ పూజారులతో కలిసి జాతర పోస్టర్‌ను ఆవి ష్కరించారు. అనంతరం తల్లులను దర్శించుకొని మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు జరిగే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకార్యాలు కలుగకుండా అన్నివిధాలా నిధులు కల్పిస్తామని తెలిపారు. ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులతో వెళ్లి కావలసిన పనులను అంచనా వేసినట్లు పూజారులు తెలిపారు. వీరి వెంట ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు డీఈఈ, ఈఈ, ఏఈలు సర్పంచ్ మల్లెల రాజేశ్వరి, యూత్ అధ్యక్షులు సురేష్, సమ్మక్క పూజారి మధు, రవి, ఆలం నగేష్, భాస్కర్, తిరుపతి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఎంజాయ్‌మెంటు సర్వే



భూములను సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

మంగపేట: మండలంలోని బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలోని 44 సర్వే నంబర్‌లో సాగులో ఉన్న గిరిజన రైతులను గుర్తించేందుకు తహసీల్దార్ ఎంపెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎంజాయ్‌మెంటు సర్వేను బుధవారం ప్రారంభించారు. ఈనెల 6న భూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు ములుగు ఆర్డీఓ కూతాటి రమాదేవి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామశివారులోని సర్వే నంబర్ 44లో రైతులు తాము గత 40, 50 ఏళ్ల నుంచి భూమిని సాగు చేసుకుంటున్నామని ఆయా భూములపై తమకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇప్పించాలని గిరిజన రైతులు ఆర్డీఓను కోరారు. సమస్యను తనపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని హామీ ఇచ్చిన విషయం విదితమే. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం తహసీల్దార్ 42 సర్వే నంబర్‌లో పంట సాగు చేస్తున్న గిరిజన రైతులను గుర్తించేందుకు ఎంజాయ్ మెంటు సర్వేను ప్రారంభించారు. బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలోని 44 సర్వే నంబర్‌లో మొత్తం 736 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అందులో సుమారు 400 ఎకరాలకు పైగా గంధం నరహరి, సముద్రాల నర్సయ్య, తుల అప్పయ్య పట్టాదారు కాలంలో ఉన్నట్లు రికార్డుల్లో ఉందని, మరో 300 ఎకరాలకు పైబిలుకు ప్రభుత్వ భూమిగా ఉందని అధికారులు చెపుతున్నారు. నరహరి, నర్సయ్య, అప్పయ్య పేరిట పట్టాకాలంలో ఉన్న 400 ఎకరాలకు పైగా ఉన్న భూములను 50 ఏళ్ల క్రితం నుంచి తాము సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన కొందరు ప్రభుత్వ భూమిని వారి పేరిట రికార్డుల్లో ఎక్కించుకున్నారన్నారు. అధికారులు స్పందించి గత 40 , 50 ఏళ్ళుగా సాగు చేసుకుంటున్న భూములకు తమ పేరిట పట్టాలు ఇప్పించాలని గిరిజన రైతులు కోరుతున్నారు.

విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి



ఎగ్జిబిట్లను తిలకిస్తున్న ఏసీఎంఓ రవీందర్

ఎస్ఎస్ తాడ్వాయి : విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని ఏసీఎంఓ రవీందర్ అన్నారు. బుధవారం మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను ఆయన పరిశీలించారు. విద్యార్థులు సబ్జెక్ట్‌ల వారీగా వివిధ రకాల ప్రయోగాలతో తయారు చేసిన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని విద్యార్థులు తయారు చేసిన ఆకట్టుకున్నాయన్నారు. ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను నార్లాపూర్ జెడ్పీ పాఠశాల, ఊరట్టం గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు తిలకించారు. న్యాయనిర్ణేతలుగా వెంకటేశ్వర్లు, నంద కిషోర్, సాంబయ్య వ్యవహరించారు. ఉత్తమ ఎగ్జిబిట్లను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సరోజన, పీడీ లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు తేజ్య, వెంకటేశ్వర్లు, దేవేంద్ర, అశ్విని, ప్రశాంతి, సరస్వతి, సుమలత, పార్వతి, రాధిక, ఏకాంబ్రం, పాల్గొన్నారు.

నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అరవిందకుమార్‌రెడ్డి

వెంకటాపురం(కె): మండలంలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి అరవిందకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని ఉప్పేడు, వీరాపురం, రామచంద్రాపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆలుబాక, ఉప్పేడు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, పాల్గొన్నారు.

పీఆర్‌టీయూతోనే సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న మాదేశ్వర్‌రావు

ఎస్ఎస్ తాడ్వాయి : టీఎస్ పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆ సంఘం రాష్ట్ర అసోసియేషన్ బాధ్యులు పాయం మాదేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షుడు కొర్నెబెల్లి నారాయణరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా అయన హాజరై మాట్లాడారు. 317 జీవో ప్రకారం బదిలీ పై వచ్చిన వారికి వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏ, ఏరియల్స్ మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి ప్రసాద్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో బాబురావు, నర్సింహులు, కీర్తిమంతారావు, లక్ష్మయ్య, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

వివాదాస్పదంగా ఆర్టీసీ బస్టాండ్ స్థలం

కాటారం: మండల కేంద్రానికి సమీపంలోని మహదేవపూర్ వైపు గతంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించి కూల్చివేసిన స్థలం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. కొంతకాలంగా ఊసే లేకుండా పోయిన బస్టాండ్ స్థల సమస్య ఆర్టీసీ అధికారులు హైకోర్టు ఆర్డర్‌తో రావడంతో తిరిగి వెలుగులోకి వస్తుంది. కొన్నేళ్ల క్రితం ప్రభుత్వం దాతలు విరాళంగా ఇచ్చిన భూమిలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారు. అధికారులు బస్టాండ్ వినియోగంలోకి తీసుకురావడంలో విఫలమవడంతో ప్రారంభానికి నోచుకోకుండానే మూతపడింది. దీంతో సదరు భూ యజమానులు ఆర్టీసీ బస్టాండ్‌ను కూల్చివేసి కంచె నిర్మించారు. ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ భూమిపై చట్టపరంగా కోర్టును ఆశ్రయించారు. అట్టి భూమిని ఆర్టీసీ స్వాధీనం చేసుకొని బస్టాండ్ పునరుద్ధరణ ప్రక్రియ చేపట్టాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు మంథని డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఆర్టీసీ డీఎం శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీధర్, ఆర్టీసీ సివిల్ ఏఈ శ్రీనివాస్ బుధవారం స్థలం వద్దకు చేరుకొని బస్సులు తిప్పడానికి ఏర్పాట్లు మొదలుపెట్టడంతో సదరు భూమి సంబంధిత వ్యక్తులు అడ్డుకున్నారు. తమ భూమిని ఎలా ఆక్రమిస్తారని ఆర్టీసీ అధికారులకు ఎదురుతిరిగారు.



ఇరువర్గాలతో మాట్లాడుతున్న ఎస్సై శ్రీనివాస్

ఆ ఇద్దరు..గండర 'గండ్ర'లే



మొగుళ్లపల్లి: భూపాలపల్లి నియోజకవర్గంలోని ఇద్దరు నాయకులు గండర గండ్రలేనని.. రాజకీయ ఊసరవెల్లులని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ ఆ ఇద్దరు రాజకీయరంగంలో పార్టీలు మారుతూ తమ ఆస్తులను కాపాడుకుంటున్నారు. వారికి రాబోయే కాలంలో ప్రజాప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. సమావేశంలో బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.